క్లుప్తంగా

అలరించిన నామ సంకీర్తన



పాత గుంటూరు: బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై నాదోపాసన సంస్థాన్ ఆధ్వర్యంలో శనివారం భజరే గోపాలం నామ సంకీర్తన భక్తుల్ని ఆకట్టుకుంది. ఆలయ అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య, ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీరామపాద భాగవతార్ పలు భక్తి కీర్తనల్ని శ్రావ్యంగా ఆలపించారు. గోకుల్ స్వామినాథన్, ఎం. హరిహరణ్, సంపత్ కుమార్, శ్రీనివాస్, రమేష్ రామచంద్రన్ వాయిద్య సహకారం అందించారు.

నేడు సినీ కళాకారులకు పురస్కారాల ప్రదానం

పాత గుంటూరు: గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆదివారం కళాదర్బార్ సాంస్కృతిక సంస్థ, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అమర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు, మహాదాత ఆళ్ల దశరథరామిరెడ్డి ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు కళాదర్బార్ అధ్యక్షుడు పొత్తూరి రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే సభలో ప్రముఖ సినీ నటి సుధకు మహానటి సావిత్రి పురస్కారం, గాయకులు చంద్రతేజ, కె. ప్రవీణ్ కుమార్, కాట్రగడ్డ శ్రీనివాసుడు, సత్యానంద్, జయశ్రీ ప్రఖ్య, శైలజ, మాధవి, ఇందునైనలకు పురస్కారాలు ప్రదానం చేసి సత్కరించనున్నట్లు తెలిపారు. ముందుగా ఘంటసాల గానామృతం పేరుతో సినీ సంగీత విభావరి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సంగీతాభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

ఉచిత వైద్య శిబిరంలో 70 మందికి పరీక్షలు

గుంటూరు మెడికల్: గుంటూరువారి తోట 7వ లైన్‌లోని కేర్ వెల్ హాస్పిటల్‌లో శనివారం లివర్ సమస్యలపై ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ నాగూర్ బాషా సేవలందించారు. రూ. 10 వేల విలువ చేసే ఫైబ్రో స్కాన్ ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలు 70 మందికి చేసినట్లు వెల్లడించారు. పేదల సౌకర్యార్థం కొద్ది రోజుల్లో మరో వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్ బాషా తెలిపారు. ముందస్తుగా 8341713713, 9854757999 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



పాత గుంటూరు: అమరావతి రోడ్డులోని ఆనంద నిలయం ఆశ్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటీనియల్ ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త చేరెడ్డి భాస్కర్, కార్యదర్శి మండవ రాజగోపాల్, మద్దినేని సుధాకర్, మానవత సంస్థ కార్యదర్శి రమణబాబు, బోడపాటి ప్రభాకర్, వీరయ్య, నవీన్ చక్రవర్తి, సుబ్రమణ్యం, గోపీనాథ్ పాల్గొన్నారు.

17న విద్యార్థులకు డ్యాన్స్ పోటీలు

నెహ్రూనగర్: ఏపీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో ఇంటర్ స్కూల్ డ్యాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు లోకేష్ పేర్కొన్నారు. నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పోటీల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో వెస్టన్, క్లాసికల్, సోలో, గ్రూప్ డ్యాన్స్ విభాగాల్లో పోటీ ఉంటుందని తెలిపారు. పాల్గొనేవారు ఈనెల 15వ తేదీ లోపు పేర్లను 9110716045, 9848210265 నంబర్లకు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.

వీవీఐటీ అధ్యాపకుడికి డాక్టరేట్



పెదకాకాని: వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని సైన్స్ అండ్ హ్యూమానిటీస్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన కొండా లక్ష్మారెడ్డి పరిశోధనలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసినట్లు చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. నంబూరు వీవీఐటీలో శనివారం అభినందన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కొండా లక్ష్మారెడ్డి కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో మ్యూచువల్ ఫండ్ సెలక్షన్ బిహేవియర్ ఆఫ్ ఇండివిడ్యువల్ ఇన్వెస్టర్స్ త్రూ ది మీడియేటింగ్ రోల్ ఆఫ్ పర్సీవుడ్ రిస్క్‌పై చేసిన పరిశోధనా పత్రాలను ప్రొఫెసర్ డాక్టర్ కడప లలిత పర్యవేక్షణలో అందించినట్లు తెలిపారు. కొండా లక్ష్మారెడ్డిని వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి అభినందించారు.

శరవేగంగా నగరాభివృద్ధి

ఎమ్మెల్యే ముస్తఫా

పట్నంబజారు: నగరాభివృద్ధి శరవేగంగా ముందుకు సాగుతోందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా చెప్పారు. నియోజకవర్గంలోని 12, 13, 14 డివిజన్ల పరిధిలో శనివారం పర్యటించి, స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు వెళుతోందని చెప్పారు. నగరాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల జ్యోతి, ఆబీద్, సంకూరి శ్రీను, శ్రీను, సలీం, హన్ను పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

పవిత్ర కార్తిక మాసం పురస్కరించుకుని లాలాపేటలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో వైఎస్సార్ సీపీ నేతలు సుబ్బారెడ్డి, సుబ్బులు ఆధ్వర్యంలో శనివారం మాలధారులకు అన్నదానాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.



కాలువల్లో పూడిక తీయిస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా

క్రమశిక్షణతో కూడిన చదువుతో ఉన్నతస్థాయి

గుంటూరు ఎడ్యుకేషన్: క్రమశిక్షణతో కూడిన చదువుతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని మేఘాలయ రాష్ట్ర సహకార, పశుసంవర్ధక, కార్మికశాఖ పూర్వపు ముఖ్య కార్యదర్శి జి. హరిప్రసాదరాజు పేర్కొన్నారు. మార్కెట్ సెంటర్లోని హిందూ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల వార్షిక సమ్మేళనాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న హరిప్రసాదరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని, భవిష్యత్తును నిర్దేశించుకుని ముందుకు వెళ్లేందుకు ముఖ్యమైనదని తెలిపారు. ఓఎన్‌జీసీ పూర్వ జనరల్ మేనేజర్ డాక్టర్ దేశిరాజు వీఆర్ మూర్తి మాట్లాడుతూ పూర్వ విద్యార్థిగా తన ఉన్నతికి హిందూ కళాశాల ఎంతో దోహదపడిందని చెప్పారు. ఆంధ్ర రంజీ ట్రోఫీ మాజీ క్రీడాకారుడు డీవీ సుబ్బారావు మాట్లాడుతూ హిందూ కళాశాల క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని, విద్యార్థి దశలో తాము చదువుతో పాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనేవారిమని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ చెరువు రామకృష్ణమూర్తి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సంఘం సహాయ, సహకారాల్ని అందిస్తోందని తెలిపారు.



హరిప్రసాదరాజును సత్కరిస్తున్న జూపూడి రంగరాజు, పూర్వ విద్యార్థులు

ప్రిన్సిపాల్ పి.ఎం. ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యార్థులకు జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవడంలో పూర్వ విద్యార్థులు ప్రేరణగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల విశ్రాంత అధ్యాపకులైన దత్త ప్రసాద్, డాక్టర్ కె. సుబ్రహ్మణ్య శాస్త్రి, కె. ప్రభాకర్‌ను సత్కరించారు. ప్రతిభ గల విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం ప్రకటించిన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మాజేటి సోమశేఖరరావు, కేవీఎస్ దుర్గాప్రసాద్, డాక్టర్ గౌరీ శంకర్, ఎన్. సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వీనులవిందుగా సినీ సంగీత విభావరి



పాత గుంటూరు: అమరావతి రోడ్డు అన్నదాన సమాజం వేదికగా నవ కళోదయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకుల్ని అలరించింది. పలు చిత్రాల్లోని పాటల్ని గాయకులు టి. సుధీర్, ఘన శ్యామాచారి, వై. సుబ్బారావు, బాబూరావు, పత్రి గాయత్రీదేవి, చింతా రజని ఆలపించారు. వీరికి కీబోర్డుపై రవి, తబలాపై వెంకట్, ప్యాడ్స్‌పై సురేష్ వాయిద్య సహకారాన్ని అందించారు. సంస్థ అధ్యక్షుడు పి.యల్.యన్.మూర్తి కళాకారుల్ని సత్కరించారు. కార్యక్రమంలో బిల్లా అశోక్, వెంకాయమ్మ పాల్గొన్నారు.

బాలుడి ఆత్మహత్య

గుంటూరు ఈస్ట్: బాలుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటనపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. లక్ష్మీనారాయణపురానికి చెందిన జొన్నాడ రాము కుమారుడు అంజి (15) తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. చదువులో వెనుకబడడంతో మానసికంగా కుంగిపోయి శనివారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. అరండల్‌పేట 6/3లో వెబ్‌ల్యాబ్ టెక్నాలజీస్ కన్సల్టెన్సీని సునీల్‌కుమార్ నిర్వహిస్తున్నాడు. రాజేష్‌కుమార్ ఉద్యోగం కోసం అతడ్ని కలిశాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి రాజేష్‌కుమార్ వద్ద రూ. 3 లక్షలు తీసుకుని ఇప్పించలేదు. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దళిత సంఘాల ఆందోళన



పొన్నూరు: పొన్నూరు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఓ వ్యక్తి అవమానించడంపై దళిత సంఘాలు, జై భీమ్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం అంబేడ్కర్ విగ్రహం వద్ద మెట్ల పైభాగంలో ఒక వ్యక్తి మద్యం మత్తులో హల్ చల్ చేశాడు. వెంటనే పట్టణ పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అంబేడ్కర్‌ను అవమానించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. డీఎస్పీ జనార్దనరావు, అర్బన్ సీఐ అల్తాఫ్ హుస్సేన్ ఘటనా స్థలానికి చేరుకుని, సంఘాల నాయకులతో మాట్లాడి ఆందోళనను విరమింపజేశారు.

అవినీతి అంతంతోనే దేశ ఆర్థికాభివృద్ధి


లక్ష్మీపురం: ప్రపంచ మంతటా వివిధ రూపాల్లో తాండవిస్తున్న అవినీతి ఆర్థికాభివృద్ధిని, సామాజిక న్యాయాన్ని దెబ్బతీస్తోందని సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివం పేర్కొన్నారు. అవినీతి అంతంతోనే దేశ ఆర్థికాభివృద్ధి ఆయన తెలిపారు. అరండల్ పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో శనివారం అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో అవినీతి , అక్రమాలను నిర్మూలించాలంటే పటిష్ఠమైన విధానాలను చేపట్టాలని కోరారు. వాటి అమలుకు సమర్థమైన సంస్థల్ని ఏర్పరచాలని అభిప్రాయపడ్డారు. రాజకీయ పార్టీలకు విరాళాలు, ఎన్నికల వ్యయం విషయంలో పారదర్శకత ఉండేలా చూడాలని కోరారు. ప్రభుత్వాధికారులు విధి నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాధన వ్యయంలో పారదర్శకత, జవాబుదారీతనాలకు పెద్దపీట వేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, సీనియర్ సభ్యులు అవధానుల హరి, గుప్తా, భాస్కరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివం

నేటి నుంచి పుస్తక మహోత్సవం

పాత గుంటూరు: విశాలాంధ్ర బుక్ హౌస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్‌లోని ఏఈఎల్ బీఈడీ కళాశాల ఆవరణలో ఈ నెల10వ తేదీ నుంచి 31 వరకు 23వ పుస్తక మహోత్సవం (పుస్తక ప్రదర్శన) ఏర్పాటు చేసినట్లు అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, బుక్ హౌస్ మేనేజర్ మురకొండ మల్లికార్జునరావు తెలిపారు. బుక్ హౌస్‌లో శనివారం విలేకరుల సమావేశంలో శివ ప్రసాద్ మాట్లాడుతూ 10న సాయంత్రం 5 గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రదర్శనలో 20 వేల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఆర్.కె. నారాయణ్, కుష్వంత్ సింగ్, మహాత్మాగాంధీ, నెహ్రూ రచనలతో పాటు గురజాడ, శ్రీశ్రీ వంటి ప్రఖ్యాత రచయితల రచనలు, ఆధ్యాత్మిక, వాస్తు శాస్త్ర గ్రంథాలయాలతో పాటు, వైద్య, ఆరోగ్య, పాపులర్ సైన్స్ గ్రంథాలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థుల కోసం అన్ని రకాల కాంపిటేటివ్, గ్రామర్, రిఫరెన్స్ బుక్స్, తెలుగు అకాడమీ టెక్స్ బుక్స్,100 రకాల డిక్షనరీలు కూడా ఉంటాయని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగే ప్రదర్శనను పుస్తక ప్రియులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. అరసం ఆధ్వర్యంలో ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక ఆవిష్కరణలు, పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు జరుగుతాయని వారు వెల్లడించారు.



సమావేశంలో మాట్లాడుతున్న వల్లూరి శివ ప్రసాద్, మల్లికార్జునరావు

ప్రథమ చికిత్సపై అవగాహన అవసరం

గుంటూరు మెడికల్: ప్రతి ఒక్కరికీ ప్రథమ చికిత్సపై అవగాహన అవసరమని గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ సూచించారు. రెడ్ క్రాస్ భవనంలో శనివారం నిర్వహించిన ప్రథమ చికిత్స శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనునిత్యం రోడ్డు, అగ్ని ప్రమాదాలు, ప్రకృతి విపత్తు వంటి సంఘటనలో పలువురు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఆయా సందర్భాల్లో ప్రథమ చికిత్స ద్వారా వారిని ప్రాణాపాయస్థితి నుంచి కాపాడవచ్చని సూచించారు. ప్రస్తుతం వయస్సుతో సంబంధం లేకుండా పలువురు గుండెపోటుకు గురవుతున్నారని, సీపీఆర్ మీద అవగాహన ఉంటే తప్పకుండా వారిని రక్షించవచ్చని తెలిపారు. ఇంత ప్రాధాన్యత ఉన్న ప్రథమ చికిత్స శిబిరాల్ని రెడ్ క్రాస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి జె.రఘు స్వర్ణ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రథమ చికిత్స శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. రెడ్ క్రాస్ రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ లక్ష్మీ సుశీరాణి, డాక్టర్ మేడూరి భాస్కరరావు అభ్యర్థులకు ప్రథమ చికిత్సపై మెలకువలు నేర్పించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యాలయం మేనేజర్ పిచ్చిరెడ్డి, రెడ్ క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్.కె.జానీ రసూల్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధులు

'కళ్లం' కళాశాలతో స్మార్ట్ బ్రిడ్జి ఎడ్యు టెక్ కంపెనీ ఒప్పందం

గుంటూరు రూరల్: విద్యార్థులకు నైపుణ్యం కలిగిన విద్యను అందించి వారికి ఉజ్వల భవిష్యత్తును అందించటం తమ కళాశాల లక్ష్యమని కళ్లం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి అన్నారు. శనివారం చౌడవరం గ్రామంలోని కళాశాలలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ స్మార్ట్ బ్రిడ్జి ఎడ్యు టెక్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఒప్పందంలో భాగంగా కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌తో పాటు మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కంపెనీ ప్రతినిధి జయప్రకాష్ తెలిపారు.

చలపతి ఫార్మసీలో ముగిసిన జాతీయ స్థాయి సదస్సు

గుంటూరు రూరల్: జనరిక్ మందుల తయారీలో భారతదేశం 2025 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద మూడో దేశంగా రూపాంతరం చెందుతుందని హైదరాబాద్‌కు చెందిన లారస్ ఇండియా లిమిటెడ్ జనరల్ మేనేజర్ కె.నవీన్ పేర్కొన్నారు. రెండు రోజులుగా లాం నందున్న చలపతి ఫార్మసీ కళాశాలలో జరుగుతున్న జాతీయ స్థాయి సదస్సు శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జనరిక్ డ్రగ్ డెవలప్‌మెంట్ అనే అంశం గురించి వివరించారు. బ్రాండెడ్ నేమ్ కలిగిన మందులకు ప్రత్యామ్నాయంగా జనరిక్ డ్రగ్స్ ఉపయోగిస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించామన్నారు. ఈ పోస్టర్ ప్ర జంటేషన్‌లో జేఎస్ఎస్ ఫార్మసీ కళాశాల విద్యార్థిని కె.స్వాతి మొదటి, చలపతి ఫార్మసీ విద్యార్థిని కె.మీనాక్షి శ్రీనివాస్ ద్వితీయ, కె.సి.రెడ్డి కళాశాల విద్యార్థి షేక్ రియాజ్ తృతీయ బహుమతులు సాధించారని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఏడుగురికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో చలపతి విద్యా సంస్థల అధినేత వైవీ ఆంజనేయులు, సెక్రటరీ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

పట్నంబజారు: సంక్షేమం, అభివృద్ధి పేరు వినగానే గుర్తుకు వచ్చేది రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమా చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 54డివిజన్ వెంగళరావునగర్‌లో ' మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ప్రజల్ని నిలువునా మోసం చేశారని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీల్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ప్రజలు నమ్మి ఇచ్చిన అధికారాన్ని అనుభవించి వారిని పట్టించుకోకుండా చంద్రబాబు వదిలేశారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇచ్చిన హామీల్ని నెరవేరుస్తూ ముందుకు సాగారని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మల్లవరపు రమ్య, అగ్గిపెట్టె రాజు, వైఎస్సార్ సీపీ నేతలు దాసు, రవిరాజ్ పాల్గొన్నారు.



అభిప్రాయ సేకరణలో నూరిఫాతిమా

నేడు ములుకుదురులో బజరంగ్ నేత్రజ్యోతి కళ్లజోళ్ల పంపిణీ

బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ

కొరిటిపాడు(గుంటూరు): దృష్టి లోపం సమస్య మాత్రమే కాదని, మనిషికీ-ప్రపంచానికీ మధ్య అడ్డుగోడ వంటిదని, దీన్ని పటాపంచలు చేసే దిశగా బజరంగ్ ఫౌండేషన్ నేత్రజ్యోతి పేరిట నిర్విరామ కృషి చేస్తున్నట్లు బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ తెలిపారు. పొన్నూరు మండలం ములుకుదురులో ఈ నెల 3న బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో భాగంగా నిర్వహించిన నేత్రజ్యోతి శిబిరంలో అవసరమైన 912 మందికి కళ్లజోళ్లను సిద్ధం చేశామని ఆయన పేర్కొన్నారు. ములుకుదురు మెయిన్ రోడ్డులోని పాత వాటర్ ప్లాంటు వద్ద ఆదివారం సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు కళ్లజోళ్లను పంపిణీ చేస్తామని వెల్లడించారు. బజరంగ్ నేత్రజ్యోతి శిబిరంలో కళ్లజోళ్ల ఆవశ్యకతను గుర్తించబడిన వారు అందుబాటులో ఉండి, వాటిని పొందాలని అంబటి మురళీకృష్ణ కోరారు.



మానవ మనుగడకు హక్కులు ఎంతో కీలకం

గుంటూరు ఎడ్యుకేషన్: మానవ మనుగడకు రాజ్యాంగం కల్పించిన హక్కులు ఎంతో కీలకమని జిల్లా కోర్టు పూర్వపు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కట్టా కాళిదాస్ పేర్కొన్నారు. మల్లికార్జునపేటలోని సెయింట్ ఆన్స్ మనో వికాస కేంద్రంలో శనివారం ఎంఎస్ఐ, అందేరీ హిల్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా గృహ కార్మికులతో ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కాళిదాస్ మాట్లాడుతూ మానవ హక్కుల్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలతో పాటు సమాజంపై ఉందని తెలిపారు. భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించేందుకు కొన్ని హక్కులు ఉంటాయన్నారు. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ తదితర కారణాలతో వివక్ష లేని జీవనం గడపాలని సూచించారు. ప్రైవేటు సంస్థలు, గృహాల్లో పని చేయించుకునే కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు చెల్లించాల్సి ఉందని, హక్కులకు భంగం వాటిల్లినప్పుడు కోర్టుల ద్వారా న్యాయం పొందాలని తెలిపారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించే హక్కును పొందాలని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ ప్రిన్సిపాల్ సిస్టర్ ఐడా, కో-ఆర్డినేటర్లు జి. అనురాధ, సిస్టర్ వ్యాకుల మేరీ, 150 మంది గృహ కార్మికులు పాల్గొన్నారు.



గృహ కార్మిక మహిళలతో కట్టా కాళిదాస్, సిస్టర్ వ్యాకుల మేరీ

సీతారామయ్య స్కూలు విద్యార్థుల విజ్ఞాన యాత్ర

గుంటూరు ఎడ్యుకేషన్: లక్ష్మీపురం మెయిన్ రోడ్డులోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాల 6,7 తరగతుల విద్యార్థులు శనివారం చిలకలూరిపేట మండలం తిమ్మాపురంలోని వసంత స్పిన్నింగ్ మిల్స్‌ను సందర్శించారు. కార్డింగ్, కోంబింగ్, డైయింగ్, రోవింగ్, స్పిన్నింగ్, వైండింగ్ అంశాలను ప్రత్యక్షంగా మిల్లు సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ మాట్లాడుతూ తరగతి గదిలో పాఠ్యాంశాల్ని వినడంతో పాటు ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. చూసి నేర్చుకున్నది జీవితాంతం గుర్తుండి పోతుందని పేర్కొన్నారు. వసంత స్పిన్నింగ్ మిల్స్ మేనేజింగ్ డైరెక్టర్, కృష్ణాజిల్లా మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పాఠశాల పూర్వ విద్యార్థి కావడం గర్వకారణమని, ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం మిల్లులోని వివిధ విభాగాల పనితీరును విద్యార్థులు ప్రత్యక్ష పరిశీలన చేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యుడు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపాల్ జంపని పద్మజ, వైస్ ప్రిన్సిపాల్ తేజస్వి, ప్రైమరీ ప్రిన్సిపాల్ పార్వతీదేవి, కోఆర్డినేటర్ దుర్గాశ్యాం పాల్గొన్నారు.



స్పిన్నింగ్ మిల్లులో వివిధ విభాగాల పనితీరును విద్యార్థులకు వివరిస్తున్న సంస్థ ప్రతినిధి

'రైతు నేస్తం' సేవలు సేంద్రియ రైతులకు ఊతం

గుంటూరు రూరల్: రైతులు అధిక శాతం నిరక్షరాస్యులు కావటంతో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోలేక పోతున్నారని విశ్రాంత ఐఏఎస్ అధికారి, డాక్టర్ ఎం.వి.వెంకటరెడ్డి పేర్కొన్నారు. శనివారం వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటనందున్న రైతు నేస్తం ఫౌండేషన్‌లో ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయంపై రైతు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతులకు సమయానుకూలంగా మారుతున్న సమాచారాన్ని ప్రభుత్వ సంస్థలతో పాటు స్వచ్ఛంద సంస్థలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. సేంద్రియ సాగుపై రైతుల్లో అవగాహన బాగా పెరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కులశేఖర్ మాట్లాడుతూ సేంద్రియ సాగుకు సంబంధించిన సమాచారాన్ని రైతులకు చేర్చడంలో రైతునేస్తం ఫౌండేషన్ ముందంజలో ఉందన్నారు. నందివెలుగుకు చెందిన రైతు మీసాల రామకృష్ణ, రాజుపాలెం రైతు శివనాగమల్లేశ్వరరావు వివిధ రకాల కూరగాయలు ఆకుకూరలు సాగు విధానాలను వివరించారు. మూడు రోజుల శిక్షణలో భాగంగా ఆదివారం తేనేటీగల పెంపకం, జామసాగు వివరాలను తెలియజేయనున్నట్లు రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై.వెంకటేశ్వరరావు తెలిపారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఎంవీ వెంకటరెడ్డి

జనరల్ నోటీసు

IN THE COURT OF THE PRL. DIST.JUDGE : GUNTUR
G.W.O.P. No. 1110 / 2023

Between:
1)Alla Siva Nageswara Rao,S/o. Late Raja Babu, R/o. D.No.25-6-12, R. Agraharam, 4th Line, Guntur City, 2)Alla Anusuryamma, W/o. Late Raja Babu, R/o. D.No.25-5-14, R. Agraharam, 4th Line, Guntur City, ...Petitioners

And

Nil ...Respondents

[illegible] 18-12-2023 [illegible] 10-30 [illegible]

Schedule: Guntur Dt., & Sub.Dt., within the Guntur Municipal Corporation Area, Rama chandrapura Agraharam, Ramanama kshetram, 4th lane, Municipal Old Ward No. 17, Block No.19, T.S. No.552, which I have right and executed an extent of 46 Sq.yrds of site, in Door No.25-5-14, Old Assessment No.35822, New Assessment No.1021025856 with tiled house is being bounded by: East: Joint Pathway; South: Municipal Corporation Road; West: Pathula Lakshmi's property sold to others; North: Property of Chimata Jayasri and Alla Anil Kumar; Within these boundaries an extent of 46sq. yards or 38.46 sq. mtrs., of site along with constructed tiled house, with all its fixtures and SC No.9956 Electrical Consumer connection and Municipal Water Connection deposit.

జి. శివప్రసాద రెడ్డి, బి.వి. ఆంజనేయులు
పిటిషనర్ తరఫు అడ్వకేట్స్, గుంటూరు. సెల్: 9885865860